

నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్‌కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న కలెక్టర్ విజయరామరాజు

వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 02 జనవరి 2023

## ఆధిక్యం దిశగా ఆంధ్ర జట్టు

**కడప కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:**



కల్నల్ సి.కె.నాయుడు ట్రోఫీ పేరుతో ఆదివారం స్థానిక కడప రిమ్స్ సమీపంలోని వైఎస్.రాజారెడ్డి ఏసీఏ మైదానంలో అండర్-25 పురుషుల 4 రోజుల క్రికెట్ మ్యాచ్ జరుగుతోంది. అరుణాచలప్రదేశ్ జట్టు 24 ఓవర్లలో 40 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్ దిగిన ఆంధ్ర జట్టు మొదటి రోజు ఒక వికెట్ కోల్పోయిన 264 పరుగులు ఆధిక్యతలో నిలిచింది. ఆంధ్ర జట్టు బ్యాటింగ్‌లో వంశీకృష్ణ, మహిప్‌కుమార్ 186 బంతుల్లో 127 పరుగులతో క్రీజులో ఉన్నాడు. కాగా ఇప్పటికీ ఆంధ్ర జట్టు 224 పరుగుల ఆధిక్యంతో దూసుకెళ్తోంది.

# అవ్వాతాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

## -నూతన పెన్షన్‌ల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి.జనవరి 01 ప్రభాతవార్త**



అవ్వాతాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి రూరల్ మండలాని మంజూరయిన నూతన పెన్షన్‌ల పంపిణీ లో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపిడివో మల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి పేదల పక్షపార్టీ అని అన్నారు. ఏ ఒక్క పెన్షన్ తొలగించకుండా కొత్త పెన్షన్‌లను మంజూరు చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని నిరూపించారన్నారు. నూతన సంవత్సరం రోజు పెన్షన్‌దారులలో ఆ భద్రత భావం నెలకొల్పాలని ప్రతిపక్షం కుట్రపన్నిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకరు చనిపోతే కాని మరొకరికి పెన్షన్ ఇచ్చేవారుకాదన్నారు. జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి 250రూపాయలు పెంచుతూ పోతున్నారన్నారు. పెన్షన్‌లు చంద్రబాబు హయాంలో ఎంతిచ్చేవారో ఇప్పుడు ఎంతిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు కందుకూరులో ఇరుకు సందులో సభ పెట్టి 8మంది చావుకు కారణమయ్యారన్నారు. మందుబాబులు నన్ను చూసి ఆనందపడండి, మందుబాబుకు నేనే లీడర్ అని మాట్లాడటం చంద్రబాబు అనుభవానికి సిగ్గుచేటన్నారు.

**చంద్రబాబును చూసేందుకు జనాలు ఎందుకు వస్తారు? :** 87వేల5 వందల కోట్లు రుణ మాఫీ చేశారని చూడటానికి వస్తారా? లేదా అక్క చెల్లెళ్ల రుణాలు మాఫీ చేశాడని వస్తారా? ఎన్నిల మేని ఫెస్టో లో పొందుపరచనవి ఏమైనా నేరవేర్చాడా? లేక మొదటి సంతకం చేసిన దానిపైన ఏమైనా నెర వేర్చాడా? ఎందుకు చంద్రబాబును చూడటానికి వస్తారో? ఎందుకు అవకాశమిస్తారో సమాధానం చెప్పాలన్నారు.

**ప్రతి ఆరునెలలకు ఒకసారి మంజూరవుతున్న కొత్తపెన్షన్‌లు :** జగన్ పాలనతో ప్రతి ఆరు నెలలకు ఒక సారి నూతన పెన్షన్‌లు మంజూరవుతున్నాయని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నేడు అన్నమయ్య జిల్లాకు నూతన పెన్షన్‌లు 7020 మంజూరయ్యాయని, రాయచోటి నియోజవర్గానికి నూతన పెన్షన్‌ల 1207 మంజూరయ్యాయన్నారు. చిన్నమండెం: 179, గాలివీడు 217, లక్కిరెడ్డిపల్లి 130, రామాపురం 1072, రాయచోటి రూరల్ 153, రాయచోటి మున్సిపాలిటి 211, సంబేపల్లి 145 నూతన పెన్షన్‌లు మంజూరయ్యాయన్నారు. రాయచోటి నియోజవర్గంలో 2019 నుంచి 2023 జనవరి వరకు పెన్షన్‌లు 14884 మంజూరయ్యాయన్నారు. రాయచోటి నియోజవర్గంలోని పెన్షన్‌ల మొత్తం సంఖ్య నేటి వరకు 43162 పెన్షన్‌లు పంపిణీ అవుతున్నాయని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిసి వెంకటేశ్వరరెడ్డి, మండల బీసి నాయకుడు పల్లప రమేష్, మదనపల్లి వైస్సార్‌సిపి పరిశీలకులు హబీబుల్లాఖాన్, తిరుపాల్ నాయుడు, నాయుడు, దివాన్, ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయవద్దు... సస్పెన్షన్‌కు గురికావద్దు

**క్షేత్రస్థాయిలో ఏమి జరిగినా నా దృష్టికి తీసుకురండి**

**న్యాయం చేస్తా : విఆర్ఒల సంఘంతో కలెక్టర్ గిరీషా**

**రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

రెవెన్యూశాఖకు మూలస్తంభాలు విఆర్ఒలేనని, మీరు తప్పు చేయవద్దు... సస్పెన్షన్‌కు గురి కావద్దని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పేర్కొన్నారు. వరుసగా రాజంపేట మండలంలో ముగ్గురు విఆర్ఒలతో పాటు మదనపల్లె, పీలేరు మండలాల్లో జరిగిన భూ అక్రమాలపై విఆర్ఒలనే సస్పెన్షన్ చేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ అన్నమయ్య జిల్లా విఆర్ఒల సంఘం ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైబడి విఆర్ఒలు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమగోడు వినిపించారు. పోలి విఆర్ఒ రమణరావు సస్పెన్షన్‌కు దారితీసిన పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుండబద్దలు కొట్టినట్లు తనవైఖరిని స్పష్టం చేసినట్లు తెలిసింది. తానే స్వయంగా వచ్చినంతవరకు కూడ అక్రమాలన్ని తెలిసి కూడ ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా రాళ్లు పాతితే మీరేమి చేస్తున్నారని ప్రశ్నించినట్లు తెలిసింది. తాను పరిశీలనకు రాకముందే వాస్తవాలను తెలుసుకొని ఆక్రమలను తొలగించాలని ఆదేశించినా ఎందుకు పట్టించుకోలేదని వారిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా జరిగిన పరిణామాలను విఆర్ఒల సంఘం కలెక్టర్‌కు వివరించింది. ఎమ్మెల్యే, ఆర్‌డిఒ, తహశిల్దారులు వచ్చి 2 నెలల ముందే పోలి సచివాలయం సమీపంలో జరిగిన పనులను, లేఅవుట్‌ను పరిశీలించినట్లు చెప్పారు. అన్నీ తాము చూసుకుంటామని అధికారికంగానే చెప్పడం వల్లే ఇలా జరిగిందని తెలిపినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా తప్పులు తప్పేనని, గ్రామస్థాయిలో ఇకనుంచి అయినా ఎక్కడా భూ అక్రమాలు జరిగినా ఉపేక్షించనని కలెక్టర్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. గ్రామస్థాయిలో ఎలాంటి అక్రమాలు జరిగినా బాధ్యులు విఆర్ఒలేనని గుర్తించు కోవాలన్నారు. అందుకే ఎక్కడా అక్రమాలు చోటు చేసుకొన్నా తహశిల్దారు, ఆర్‌డిఒలకు తెలియజేయాలని చెప్పారు. వారు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. విధి నిర్వహణలో నిజాయితితో, అంకితభావంతో పనిచేస్తే తాను అండగా ఉంటానని, న్యాయం చేసేందుకే మీపక్షాన నిలబడతానన్నారు. క్షేత్రస్థాయిలో పలు విషయాలను విఆర్ఒలు కలెక్టర్‌కు వివరించినట్లు తెలిసింది. ఏమి చేసినా నిబంధనలు ప్రకారం రెవెన్యూ ఆస్తుల పరిరక్షణ గ్రామస్థాయిలో విఆర్ఒలదే అన్న విషయాన్ని మరచిపోకుండా పనిచేయాలని కలెక్టర్ సూచించినట్లు తెలుస్తోంది.

## కాసులిస్తేనే....

# కరెంటు కనెక్షన్‌కు అనుమతి?!



**రెవిన్యూ అధికారులకు కాసుల పంట!**

**క్రిందిస్థాయి నుండి అధికారుల వరకూ వసూళ్లు!**

**ఇబ్బంది పడుతున్న పేదలు**

**ఎక్కడా లేని విధంగా ఆంక్షలు**

**బద్వేలు, జనవరి 01 ప్రభాతవార్త :**

బద్వేలు, గోపవరం మండలాల్లో భూ కబ్జాలు ఎక్కువయ్యాయని, వాటిని అరికట్టాలంటే మొదటగా మట్టి తరలింపు నిషేధించి తరువాత బేస్ మట్టానికి అవసరమయ్యే రాళ్ళపై ఆంక్షలు పెట్టి ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా చేయడం వల్ల కబ్జాలు అరికట్ట వచ్చనే ఆలోచనతో ఆర్డీవో ముందడుగు వేశారు. మొదటగా వాటిపైన ఆంక్షలు పెట్టినా ప్రజలు ఇబ్బందిపడి అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయినా రాను రాను అదే ఆంక్ష లు అధికారులకు కాసుల పంటగా మారుతున్నాయి. మట్టి వద్దన్నా వందల ట్రాక్టర్లు వెళుతున్నాయి. బేస్ మట్టాలకు రాళ్ళు తోలకూడదని నిషేధించినప్పటికీ దొంగ చాటుగా క్రింది స్థాయి అధికారుల అనుమతితో యధావిధంగా జరుగుతున్నాయి. ఇక విద్యుత్ కనెక్షన్‌కు వస్తే ఇదే పెద్ద సమస్య అని మొదట అనుకున్నా నేడు సులభతరం కావడమేగాక అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. డికేటిలో ఇళ్ల నిర్మాణాలు కట్టి విద్యుత్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసు కోవాలంటే తప్పనిసరిగా ఎన్‌ఓసి కావాలని గతంలో ఆర్డీవో ఆంక్షలు పెట్టారు. నేడు వాటన్నిటికీ ఒక్కటే సమాధానం. కాసులు ఇస్తే కనెక్షన్ అన్న చందంగా తయారై నిత్యం గోపవరం మండలంలో క్రింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకూ కనెక్షన్‌ల పేరిట పూర్తిస్థాయిలో వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఎక్కడా లేని విధంగా బద్వేలు, గోపవరం మండలా ల్లో మాత్రమే అధికారులు ఇంటికి విద్యుత్ కనెక్షన్‌కు ఎన్‌ఓసి కావాలని తెలపడంతో ఇదే అదునుగా భావించిన రెవిన్యూ అధికారులు, సిబ్బంది దోచుకోవడం మొదలుపెట్టారు. కొత్త నిర్మాణానికి ఎన్‌ఓసి అడగడం సమంజసమైనప్పటికీ గతంలో ఇల్లు నిర్మించుకొని, ఇంటిపైన మరో ఇల్లు నిర్మించుకున్నాక వాటికి విద్యుత్ కనెక్షన్ కావాలన్నా విద్యుత్ అధికారులు ఎన్‌ఓసి అడగడంతో అధికారుల వద్దకు వెళితే డబ్బులు ఇస్తేనే ఇస్తున్నారు. అది కూడా ఒకటికి పలుమార్లు వారి చుట్టూ తిప్పుకోవడం జరుగుతుంది. ఎక్కడా లేని విధంగా ఈ వ్యవహారం బద్వేలు, గోపవరం మండలాల్లో జరగడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. భూకబ్జాలను అరికట్టినప్పటికీ ఇలాంటి కొన్ని ఆంక్షల వలన ప్రజలు పడే ఇబ్బందులు అన్నీ, ఇన్నీ కావు. అలా అని విద్యుత్ కనెక్షన్‌లు ఆపివేస్తున్నారా? కాసులు తీసుకొని ఎన్‌ఓసి ఇస్తు న్నారు. ఇంత దానికి ఇన్ని ఆంక్షలు ఎందుకని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. అధికారులకు డబ్బులు ఇచ్చేం దుకే ఈ ఆంక్షలు పెట్టారా? దీని వలన ప్రజలు పడే బాధలు ఉన్నతాధికారులు ఎందుకు గమనించడం లేదని, బద్వేలులో 80 శాతం డికేటి స్థలాలలో ఇళ్ళ నిర్మాణాలు అక్కడక్కడా జరుగుతున్నా వాటికి కూడా ఆంక్షలు లేవు. ఇలాంటపుడు ప్రజలను ఇబ్బంది పెట్టడం వలన అధికారులకు వచ్చే ఫలితం ఏమిటి? ఇలా విద్యుత్ కనెక్షన్ పేరిట అధికారులు కాసులు దండుకోవడం శోచనీయం అని, ఇప్పటికైనా పునరాలోచించి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# వైయస్ఆర్ పెన్షన్ కానుక పెంపు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా





**కడప, జనవరి 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో వైయస్సార్ పెన్షన్ కానుక ఇకపై ప్రతి నెలా రూ.2,750.00 లకు పెంచడం జరిగిందని అవ్వతాతలు, అక్క చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో పెంచి ఇవ్వడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా అన్నారు. ఆదివారం నగరంలోని 25, 34 వ డివిజన్ పరిధిలలో వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి రైతులందరూ మంచి పంటలు పండి రైతులకు మంచి గిట్టుబాటు ధరలు పొందాలని, వర్తకులకు అందరికీ తమ వ్యాపారాలలో దినదినాభివృద్ధి చెందాలని, యువతి యువకులందరికీ మంచి ఉద్యోగాలు లభించాలని, 2022 సంవత్సరములో జరగనివి ఈ 2023 సంవత్సరంలో మేలు జరగాలని భగవంతుని ప్రార్థించడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగానే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అవ్వ తాతలకు, అక్కా చెల్లెమ్మలకు, వితంతువులకు, వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు రూ.3 వేల వరకు పెంచుకుంటూ పోతానన్న మాటకు కట్టుబడి ఈరోజు రూ. 250 లు పెంచి రూ.2500-00 నుండి రూ.2750-00 లు చేయడం జరిగిందన్నారు. సదర్ పెన్షన్లను వాలంటీర్ ద్వారా, సచివాలయ కన్వీనర్ల ద్వారా ప్రతి గడపకు వెళ్లి తలుపు తట్టి పెన్షన్లను అందించడం జరుగుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా పింఛన్ల సొమ్మును పాటు కొత్త పెన్షన్లు మంజూరు చేయడం పట్ల అవ్వ తాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కొత్త సంవత్సరంలో రాబోవు సంక్రాంతి సంబరాలు ఇప్పుడే వచ్చాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ, 34 వ డివిజన్ కార్పొరేటర్ అలీ అక్బర్, ఇతర కార్పొరేటర్లు షేక్ మొహమ్మద్ షఫీ, అజ్మతుల్లా ఖాన్, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్నారై తోట కృష్ణ, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

## స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులు



**బద్వేలు అర్బన్, జనవరి 01 ప్రభాతవార్త :**

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో తెల్లవారుజామున వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో పంచామృతాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అభిషేకం కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆలయ కమిటీ సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, కనమర్లపూటి మస్తాన్ రాజా, సూరు సుబ్బారావు, టింబర్ డిపో అశోక్, యాదాళ్ళ సుధాకర్, ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకట రమణ, ధనలక్ష్మి, పబ్బతి వసంత లక్ష్మి, కనమర్లపూటి అరుణ, సువర్ణ, వసంత, కుప్పం దాక్షాయణి, కందుకూరు పీరయ్యతో పాటు ఆడిటర్ గండికోట శివ కుమార్ కుటుంబ సభ్యులు, పబ్బతి సాయితో పాటు పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

# బ్రహ్మంగారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**బ్రహ్మంగారి మఠం, జనవరి 01 ప్రభాతవార్త :**



జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేం ద్ర స్వామి జనులను జాగృతపరిచిన గొప్ప సంఘ సంస్కర్తగా, జరిగేవి, జరగబోయేవి తన కాలజ్ఞానం ద్వారా ముందుగానే చెప్పిన గురువు, అజ్ఞానులను జ్ఞానులుగా మార్చినటువంటి మహా రాజయోగి అయిన బ్రహ్మంగారి దర్శనం కోసం భక్తులతో ఆంగ్ల సంవత్సరం మొదటి రోజు కావడంతో భక్తులు బారులు తీరారు. బ్రహ్మంగారి దర్శనం కోసం గంటల తర బడి క్యూ లైన్‌లో వేచి వుండి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం బ్రహ్మం గారికి నిప్పు తెచ్చిన పోలేరమ్మ గుడికి, హరిజనుడైన కక్కయ్య గుడికి బ్రహ్మంగారు కందిమల్లాయపల్లెలో నివాసం ఉన్న చోటికి, పక్కనే ఉన్న రామాలయంలోని స్వామివారిని భక్తులు దర్శించుకొని, తరువాత బ్రహ్మం సాగర్ ప్రాజెక్టును తిలకించేందుకు భక్తులు తరలివెళ్ళారు. బ్రహ్మంగారి దర్శనార్థం వచ్చిన భక్తులతో బ్రహ్మంగారి మఠం అంతా శోభాయమానం సంతరించుకుంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేసి, అన్నదాన కార్యక్రమాలు కూడా ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఏర్పాటు చేశారు.

# పలువురు ఆర్యవైశ్యులకు సన్మానం





**బద్వేలు అర్బన్, జనవరి 01 ప్రభాతవార్త :**

నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది పి.వి. ఎన్.ప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, సత్యా టౌన్‌షిప్ సముద్రాల సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు, ఆర్యవైశ్య నాయకులు యాదాళ్ళ కృష్ణమూర్తి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, హాజరత్, బచ్చు సురేష్, కొలిశెట్టి నాగరాజ, జొన్నల గడ్డ శ్రీధర్, మునగా చలమయ్య, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, ఉరిమి శ్రీనివాసులు, భూపాలం నాగరాజారావు, దిండుకుర్తి సుబ్బారాయుడు, మాలేపాటి వెంకటేశ్వర్లు, బైసాని కార్తీక్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు పలువురు నాయకులను శాలువా, పూలమాలల తో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం

**రాయచోటి, జనవరి 01 ప్రభాతవార్త**



ప్రజల నుంచి పిర్యాదులును స్వీకరించి వాటిని పరిష్క రించేందుకు ఈ నెల 02న సోమవారం ఉదయం 10 గంటల నుంచి స్పందన అర్జీలు స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదా రులు తమ విజ్ఞప్తులను సంబందిత గ్రామ, మండల, డివిజన్‌లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభంకు ముందు సోమవారం ఉదయం 9:45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబందించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులను అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించి నట్లు తెలిపారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరు కోవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎం మార్గదర్శకాలు పాటిద్దాం

**ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**

**వాల్మీకిపురం, జనవరి 1ప్రభాతవార్తః**



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకాలు పాటించి వారి ఆశయాలను నెరవేర్చేందుకు కషిచేస్తామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజల సమక్షంలో నూతన సంవత్సరం కేకును కట్‌చేసి అందరికి పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నలుమూలల నుంచి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం పీలేరు ఎమ్మెల్యే యర్రాతివారి పల్లెలో రాష్ట్ర భూగర్భ గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు అభిమానులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధితో పరుగులు తీద్దాం**

ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

IVలో

**ప్రజల పక్షపాతి వార్తా దినపత్రిక**

జడ్‌పిటిసి శ్రుతి

IVలో

## జగనన్న ఆశయ సాధనకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే

**రాయచోటి రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి రాయచోటి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్, వైసీపీ మైనార్టీ నాయకులు బేపారి మహ్మద్‌ఖాన్ గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమాభివృద్ధిలో ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. జగనన్న ఆశీస్సులతో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. బేపారి మహ్మద్ ఖాన్, ఫయాజ్ రహమాన్‌లు వారితో పాటు మున్సిపల్ కౌన్సిలర్ అన్నా సలీం, వైకాపా నాయకులు అజంతుల్లా, కొత్తపల్లి ఇంతియాజ్, బేపారి జాబివుల్లా, బేపారి అసద్‌ఖాన్, 9వవార్డు కన్వీనర్ రహమాన్ పాల్గొన్నారు.

## శ్రీ సిద్దమ్మతల్లికి వైభవంగా పూజలు

**గోపవరం,జనవరి 1 ప్రభాతవార్త;**



మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రదాన రహదారిలో వెలసిన మహిమాణ్విత శ్రీ సిద్దమ్మ తల్లి పేరంటాళ్లకు ఆదివారం అంగ రంగ వైభవంగా పూజలను నిర్వహిం చారు.ఆలయ నిర్మాణదాతలు సిద్దే శ్వర ప్రసాద్, రాగసుదాల ఆద్వర్యం లో కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.నూతన సంవత్సర వేడుకలలో బాగంగా పరిసర గ్రామాలకు చెందిన వేల మందికి అన్నదాన కర్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నిత్యం ఇక్కడ శ్రీ సిద్దమ్మ తల్లికి పూజలు జరుగుతూ ఉంటాయి. నూతన వాహణాలను అమ్మ వారి సమక్షంలోకి తీసుకెల్తారు. బద్వేలు పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు అమ్మవారి పూజలకు హాజరైన వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేసారు.అదే విదంగా ఇక్కడ వెలసిన శ్రీ సిద్దమ్మ తల్లికి పూజలను నిర్వహిస్తే ఎంతటి సమస్యలైనా వెంటనే తొలగిపోతాయని భక్తుల ప్రఘాడ నమ్మకం. పసుపు తో సిద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.కార్యక్రమంలో పరి సర గ్రామాల నుంచి అదిక సంఖ్యలో భక్తులు హాజరైయ్యారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**దువ్వూరు, జనవరి 1, ప్రభాతవార్త:**



కస్తూర్బా బాలికల విద్యాలయంలోని విద్యార్థులను మంచి క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానం సాధించాలని మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్ అన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థినిలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం బాలికలతో మాట్లాడుతూ చక్కగా చదవాలని సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం బాలికల విద్య కొరకు కస్తూర్బా బాలికల పాఠశాలను ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగంచేసుకొని బాగా చదివి జీవితంలో స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## పెంచిన పింఛన్లు పంపిణీ

**దువ్వూరు, జనవరి 1, ప్రభాతవార్త:**



15 గ్రామ సచివాలయాల్లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వికలాం గులకు, వితంతువులకు చర్మకారులు పింఛను దారులకు పెంచిన ఆయా పంచాయతీ పరిధిలో సర్పంచులు, ఎంపీటీసీలు పంపిణీ చేశారు. నీలాపురం గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్ రామయ్య, మూడిండ్ల పల్లెలో రాజగోపాల్ రెడ్డిలు కొత్తగా పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా పింఛన్లు ఇవ్వడం రూ.2500 నఉంచి రూ.2750 ఇవ్వడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలు మృతి

**దువ్వూరు, జనవరి 1, ప్రభాతవార్త:**

మైదుకూరు నుంచి ఆళ్లగడ్డకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఆదివారం పెనుగొండ వెంకట సుబ్బమ్మ (72) అనే వృద్దురాలు మరణించింది. వివరాలు ఇలా ఉన్నాయి. చాపాడు మండలం నాగులపల్లెకు చెందిన వెంకట సుబ్బమ్మ తన వృద్ధ్యా పింఛను కోసం మైదుకూరు నుంచి ఆర్టీసీ బస్సు ఎక్కి చాగలమర్రి మండలం బి.వనిపెంట గ్రామంలో పింఛను తీసుకునేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో దువ్వూరు సమీపంలో బస్సులోనే మరణించింది. పక్కనే ఉన్న ప్రయాణికురాలు కండక్టరుకు తెలపడంతో వెంకటసుబ్బమ్మ ఆధార్‌కార్డు, పింఛనుకార్డులోని ఫోన్‌కు సమాచారం తెలిపారు. బంధువులు వెంకట సుబ్బమ్మ మృతదేహాన్ని తీసుకెళ్లారు. పెంచిన పింఛను తీసుకోకుండా మృతి చెందడం బాధాకరం.

## ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:**



ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య ఆధ్వర్యంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి వెల్లువలా ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేక్‌ను కట్ చేసి ఘనంగా సత్కరించారు. ఎంపీపీ సుదర్శన్‌రెడ్డికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయ కులు గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, గంగమ్మ, ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకట నారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రభా కర్‌రెడ్డి, వెంకటరమణ, ఎంపీటీసీలు దస్తగిరి, లక్ష్మినారాయణ, జగన్‌మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు శిద్దారెడ్డి, నాగముని, లక్ష్మిరెడ్డి, నారద, వెంకట రామిరెడ్డి, చిన్నప్ప పాల్గొన్నారు.

## అనాథ పిల్లల మధ్య నూతన సిఐ సంవత్సర వేడుకలు

**కడప క్రైం, జనవరి 1, ప్రభాతవార్త:**



ఏ పసి బిడ్డా అనాథ అని ఆవేదన పడకూడదని ఊరంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటుంటే నా అన్నవారు లేని ఆ చిన్నారుల మనసు నొచ్చుకోరాదని రిమ్స్ సీఐ కె.రామచంద్ర భావించారు. అనాథ పిల్లలకు తామే అయిన వారమని ఆయన భరోసా ఇచ్చారు. రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలోని అమ్మఒడి అనాథ శరణాలయంలో చిన్నారుల మోములో ఆనందం వెల్లివిరిసేలా ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. తమకు ఎవరూ లేరనే భావన పిల్లల్లో రాకూడదనే ఉద్దేశంతో తాను నూతన సంవత్సర వేడుకలను వారి మధ్య జరుపుకోవాలని భావించినట్లు సీఐ ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు మహా విష్ణు దేవస్థానంలో ఉత్తరద్వార దర్శనం

**రామాపురం.జనవరి 01 ప్రభాతవార్త**



అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవస్థానం మండలంలోని కంబారాయుని గుట్టపై నేడు వైకుంఠ ఏకాదశి సంద ర్భంగా ఉత్తర ద్వారా దర్శనం ద్వారా భక్తులకు మహావిష్ణువును దర్శించుకునే భాగ్యాన్ని కల్పిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి కుమ్మరపల్లి గ్రామం సర్పంచ్ ముక్కోటి భారతీ తెలిపారు. ఆదివారం నూతన సంవత్సర వేడుకలలో సందర్భంగా మహావిష్ణు దేవస్థానంలో శాస్త్రోత్తంగా వేద పండితులు మద్య స్వామి వారికి అకురార్పణ కలశాభిషేకం నిర్వహించి వచ్చిన భక్తులకు స్వామిని దర్శించుకునే భాగ్యాన్ని కల్పించారు. వేకువ జాము నుంచే స్వామిని దర్శించుకునేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున కంబా రాయుని గుట్టకు చేరుకుని మహావిష్ణువును దర్శించుకున్నారు. వచ్చిన భక్తాదు లకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా స్వామిని దర్శించుకున్న తర్వాత మహా ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సందడిగా నూతన సంవత్సర వేడుకలు

**గాలివీడు.జనవరి 01 ప్రభాతవార్త**



మండలంలోని నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. శనివారం అర్ధ రాత్రి పలు వీధుల్లో యువకులు ఎక్కువగా వేడుకల్లో పాల్గొనడమే కాకుండా కేక్‌లు కట్‌చేసుకుని సంబరాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్‌కే ఫంక్షన్ హాల్లో జెడ్‌పిటిసి భానుబీ, వారి కుమారుడు ఖాదర్ మోహిద్దీన్ ఆద్వర్యంలో వైవైస్‌ఎంపిపి యదుబూషణ్‌రెడ్డి, మండల వైసిపి మైనార్టీ యువ నాయకులు నిజాముద్దీన్, మండల వైసిపి యువనాయకులు వెంకటశివా రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గంగాధరనాయుడు, గ్రామ కన్వీనర్ సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు వేణుగోపాల్, సుధాకర్‌రెడ్డి, గోపిరెడ్డి, విశ్వనాధరెడ్డి, కెవి రెడ్డి, పెద్దప్ప, నాగభూషణ్‌నాయుడు, అమీన్, బ్రహ్మానందరెడ్డి, వెంకటాద్రి, వైసిపి మైనార్టీ నాయకులు సంబరాల్లో పాల్గొన్నారు.

## మహమ్మద్ (బొగ్గు)కు ఆర్థిక సాయం

**రాయచోటి రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం అలిమా బాద్ వీధి, ఫయాజ్ బంగ్లా ఎదురుగా అనారోగ్యంతో బాధపడుతున్న మోటారు సైకిల్ మెకానిక్ మహ్మద్ (బొగ్గును) ఆదివారం వైసీపీ మైనార్టీ నాయకులు బేపారి మహ్మద్‌ఖాన్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఫయాజుర్ రహమాన్ పరామర్శించి వారి కుటుంబానికి ఆత్మ స్థైర్యాన్ని నింపారు. అనంతరం అతని ఆరోగ్యం బాగోగులు కోసం ఆర్థిక సహాయాన్ని బేపారి మహమ్మద్‌ఖాన్ అందజేశారు. వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్ అన్నా సలీం, మైనార్టీ నాయకులు అజంతుల్లా, బేపారి జబీవుల్లా, 9వ వార్డు కన్వీనర్ ఉబైదుర్ రహమాన్, దివాకర్ పాల్గొన్నారు.

## వృద్ధులు, యాచకులకు అన్నదానం

**కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త:**



కడప నగరంలోని పలు కూడళ్లలో ఉన్న ఆసరా లేని వృద్ధులకు, యాచకులకు దాదాపు 150 మందికి బిర్యాని ప్యాకెట్లను నూతన సంవత్సర శుభసంద ర్భంగా జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.తాహిర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నదానం చేయడం పుణ్యదానంతో సమానమని ప్రతి ఒక్కరూ ఆసరా లేని వృద్దులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జన వికాస్ ప్రతినిధులు వాలేపు శివ, మస్తాన్‌వలీ, రాజేష్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యాదవ సంఘం నాయకులు

**కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త:**



టీడీపీ యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్, యాదవ సంఘం పెద్దలకు టీడీపీ యాదవ సాధికార సంఘం సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని, యాదవ నాయకులు కులస్తులు అందరూ కలిసికట్టుగా పోరాడి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుదాకర్ యాదవ్ గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు.

## అభిమానుల మధ్య శివారెడ్డి నూతన సంవత్సర వేడుకలు

**ప్రొద్దుటూరు జనవరి 1, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని ఆచార్ల కాలనీలో వైసిపి నాయకులు గంజికుంట శివారెడ్డి అభిమానులు ఆప్తుల కులాహారం మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు ఆదివారం అభిమానులు ఊరేగింపుగా గంజికుంట శివారెడ్డి నివాసానికి చేరుకొని పూలమాలలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు తన నివాసానికి చేరుకున్న అభిమానులు ఆప్తులు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భవిష్యత్తులో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాల అష్టైశ్వర్యాలతో జీవనం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి నేత బంగారురెడ్డికి శుభాకాంక్షలు

**ప్రొద్దుటూరు జనవరి 1, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికి నూతన సంవత్సరం సందర్భంగా వైసీపీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు ఆదివారం ఆయన నివాసానికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోవు రోజుల్లో మరింత ప్రజాసేవ చేసి ప్రజల మండలాలు పొంది రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు తన నివాసానికి చేరుకున్న అభిమానులకు వైసిపి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రజలు సుఖ సంతోషలతో ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

## యువతలో మార్పు రావాలి

**కడప ఏడురోడ్లు, జనవరి 1, ప్రభాతవార్త:**



స్థానిక కడప నగరంలోని ఉక్కాయపల్లెలో మస్జిదే సిద్దిక్ యూత్ ఆధ్వర్యంలో షెహరి జమాయతే అహెలే హదీస్ ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. గుంటూరు నుంచి తెలుగు ఉపన్యాసకులు పండితులు అబ్దుల్ రెహమాన్ పాల్గొని యువకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన యువత మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. అశ్లీలత ఎక్కువ అయిందని మత్తుకు యువత బానిసగా అలవాటు పడి చెడు మార్గాలకు వెళ్తున్నారన్నారు. వారి భవిష్యత్తును మనం తీర్చిదిద్దాలన్నారు. మంచి మార్గాలు చేయాలని సేవా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఏ సిద్దిక్ సభ్యులు బాదుల్లా, అన్వర్ బాషా, రహ్మతుల్లా, ఖలీల్ రాహుల్ బాషా పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల సంవత్సరం

**కడప ఏడురోడ్లు, జనవరి 1, ప్రభాతవార్త:**



నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని మృత్యుంజయకుంట సీపీఐ శాఖలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిం చారు సీపీఐ నగర కార్యవర్గ సభ్యురాలు వడ్ల భాగ్యలక్ష్మి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వెంకట శివ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 2023 నూతన సంవత్సరంలో పాలకుల వైఫల్యాలపై, ప్రజా సమస్యలపై పోరాటాలకు సమయాత్తం కావాలన్నారు. పాలకుల తప్పిదాలపై అలు పెరగని పోరాటాల ద్వారానే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. సీపీఐ నాయకులు నాగిరెడ్డి, నాగరాజు, మధు, ఆచారి నిర్మలమ్మ, కామాక్షమ్మ, ఉమాదేవి, వరలక్ష్మి, భాగ్యమ్మ, ప్రియా, తులశమ్మ, పెంచలమ్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్‌పికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్

**కడప ఏడురోడ్లు, జనవరి 1, ప్రభాతవార్త:**



నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, 2023వ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మున్సిపల్ కార్పొరేషన్ డీఎస్పీ, వన్‌టౌన్ సీఐ, టుటౌన్ సీఐ, చిన్నచౌకు సీఐలకు శాలువాలతో సన్మానించి మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనవికాస్ సేవాసమితి అధ్యక్షుడు తాహిర్ పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన న్యూ క్రీసెంట్ విద్యార్థులు

**కడప ఏడురోడ్లు, జనవరి 1, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డలో డిసెంబరు 28 నుంచి 30 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో న్యూ క్రీసెంట్ స్కూలు విద్యార్థులు పాల్గొన్న హితిమ్ 8వ తరగతి విద్యార్థి గోల్డ్ మెడల్, అమీనాబాను 7వ తరగతి సిల్వర్ మెడల్ సాధించారు. ఆదివారం న్యూ క్రిసెంట్ స్కూల్ అధినేత జిలానీ బాషా విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సాధించి స్కూల్ ప్రతిష్టను పెంచాలని కోరారు.

## తెదేపా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీఎస్.అమీర్ బాబును గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని నాకు సన్మాన కార్యక్రమం నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాసాపేట శివ బృందానికి ధన్యవాదాలు తెలిపి ఎల్లప్పుడూ నానా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకల్లో యువత

**పెండ్లిమర్రి, జనవరి 1, ప్రభాతవార్త:**



నూతన సంవత్సర వేడుకలు మండలంలో యువత నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి నుంచి యువకులు సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. పెండ్లిమర్రి యూత్ లీడర్ ఎన్.కేశవరెడ్డి, కె.శెంకట శివారెడ్డి, జి.నరసింహల ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన గుంటి నాగేంద్ర

**కడప కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:**



ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని యువ నాయకులు గుంటి నాగేంద్ర ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పుర స్కరించుకొని ఆదివారం కడప ఎర్రముక్కపల్లెలో యువ నాయకులు గఉంటి నాగేంద్ర ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదానం చేశారు. భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యువనేత నాగేంద్ర మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నేత జల్లా జగదీశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ పాకా సుంరేఉష్, టీడీపీ నాయకులు మన్మోహన్‌రెడ్డి, సీపీఐ నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య, మాజీ కార్పొరేటర్ ప్రసా ద్‌రెడ్డి, డైమండ్ మైక్రో మినరల్స్ హరీష్, తిరుమల హాస్పిటల్స్ డా.సురేంద్ర బాబు, బాలాజీ హాస్పిటల్ డా.కృష్ణకిశోర్‌రెడ్డి, కాంట్రాక్టర్ పొలంపల్లి రమణ, వైకాఎపా నేత అర్జున్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎన్జీఓ నేతలు

**కడప కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:**



కలెక్టర్ విజయరామరాజును ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ కడప అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి.రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిటీ యూనిట్ టేబుల్ క్యాలెండరు ఆవిష్కరించారు. కలెక్టరును కలిసిన వారిలో జిల్లా సిటీ నాయకులు, మహిళ నేతలు ఉన్నారు.

## బీసీ సమస్యల కోసం పాటుపడతాం

**కడప కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:**



బీసీల సమస్యల కోసం పాటుపడతామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజులు అన్నారు. నూతన సంవత్సర వేడుకలను బీసీ సంక్షేమ సంఘం నేతలు ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేతలు బంగారు నాగయ్య యాదవ్, గురుస్వామి, కొప్పుల శివయాదవ్, మధుసూదన్, నారాయణమ్మ పస్తం అంజి, నాగేశ్వరరావు, రవి, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, కృష్ణమూర్తి, బీబీ జాన్ పాల్గొన్నారు.

## త్వరలో జూడో యాత్రలు

**కడప కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా వైఎస్ఆర్ జిల్లాలో కూడా జోడో యాత్ర త్వరలో చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు వెల్లడించారు. 2023 నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలలో నూతన ఉత్సాహాన్ని నింపాలని అభిలషించారు. కర్షకులు, కార్మికులు, ప్రజలు సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంర్మిక విభాగం జిల్లా నాయకులు జాదవ అశోక్ రావు, రేవంత్, అశోక్‌కుమార్, శ్రీనివాసులు, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య, సత్యం పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకల్లో భూమిరెడ్డి

**ప్రొద్దుటూరు జనవరి 01, ప్రభాతవార్త**



2023 నూతన సంవత్సరం సందర్భంగా అభిమానుల మధ్య భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆదివారం తన నివాసంలో తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులతో కలిసి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేత నూతన సంవత్సరంలో రాజకీ యంగా మరింత ఎత్తుకు ఎదిగి సామాజికంగా సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు.

## చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు : పంతగాని

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 1 ప్రభాతవార్త**

చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నట్లు రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం అనంతరాజుపేట పంచాయతి పరిధిలోని గిరిజన పాఠశాల నందు జరిగిన విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ నిరుపేదల మధ్యలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమని, చిన్నారుల మధ్య ఎటువంటి తారతమ్య బేధాలు లేవని ఆయన అన్నారు. వారి మధ్యనే భగవంతుడు ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, సూర్యప్రకాష్‌నాయుడు, కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, హరి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్లేట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు జనవరి 01 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలో దస్తుమియా అండ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎస్ ఖాదర్‌వలీ చేతుల మీదుగా దివ్యాంగులకు ప్లేట్లు పంపిణీ చేశారు ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రొద్దుటూరు పట్టణంలోని దివ్యాంగులకు పంపిణీ చేశారు

## నల్లబోతుల యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**ప్రొద్దుటూరు జనవరి 01, ప్రభాతవార్త**



నల్లబోతుల యూత్ ఆధ్వర్యంలో పొద్దుటూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా భారీ కేకును కట్ చేసి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు నూతన సంవత్సరం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ప్రవీణ్‌రెడ్డి ప్రజాసేవలో ముందుండి రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని నాగరాజు ఆకాంక్షించారు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నల్లబోతుల నాగరాజు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస్ రెడ్డిని కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అల్లికచల్ జిల్లా జనరల్ సెక్రెటరీ వినోద్‌కుమార్ కడప పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి ఎమ్మనూరు ఆంజనేయులు టిడిపి పట్టణ అధ్యక్షు రాలు భోగాల లక్ష్మీనారాయ ణమ్మ మండల ఉపాధ్యక్షుడు కవి పల్లా సాయిరాం పట్టణ తెలుగు యువత కార్యదర్శి అలవల శ్రీనాథ్ మన్నేపల్లి శివతేజ శెట్టిపల్లె ప్రసాద్ పసల మధు, సుభాన్ నల్లబోతుల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం మాజీ ప్రెసిడెంట్‌కు సన్మానం

**కడప ఏడురోడ్లు, జనవరి 1, ప్రభాతవార్త:**



నగరంలోని బీకేఎం వీధిలో 2023 వ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకారుల సంఘం మాజీ ప్రెసిడెంట్ డి సబ్ జాన్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.హిదయత్ అలీఖాన్‌ను ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాల నుంచి స్వర్ణకారుల సంఘానికి అద్భుతమైన సేవలు అందించి ప్రజా మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్ అక్రం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఓబులవారిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:**



రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి ఆదివారం ఆయన నివాసంలో వైసీపీ సీనియర్ నాయకులు ముక్కా రూపా నంద రెడ్డి ఫౌండేషన్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వేణుగోపాల్‌రెడ్డి, మంగంపేట వైసీపీ, భరత్‌కుమార్‌రెడ్డి, తిరుపాల్ పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శుభాకాంక్షలు

**ఓబులవారిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి అన్ని విధాలా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ముస్లిం వక్ఫ్‌బోర్డు మెంబరు సుంకేసుల రవి మంత్రి పెద్దిరెడ్డిని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హుసేన్, చెన్నరాజుపోడు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో నూతన సంవత్సర సందడి

**గుర్రంకొండ, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సర సంధర్బంగా ప్రముఖ ఆలయాల్లో సందడి నెలకొంది. ప్రజలు బంధువులకు, స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.టి.రాచపల్లిలోని ఉమామహేశ్వరస్వామి ఆలయం, తరిగొండలోని శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయం, చెర్లోపల్లెలో వెలసిన శ్రీరెడ్డెమ్మకొండ దేవ స్థానం, గుర్రంకొండలోని శ్రీపోలేరమ్మగుడి, శ్రీకన్యకాపరమేశ్వరస్వామి ఆలయం, ఎదురుమిట్టలోని శ్రీసాయిబాబా ఆలయాలలో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.

## మసీదు నిర్మాణానికి రూ.3లక్షలు విరాళం

**ఓబులవారిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలో నిర్మిస్తున్న ఈద్గా మసీదుకు రాష్ట్ర వైసీపీ నాయకులు ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ అధ్యక్షులు ముక్కా రూపానందరెడ్డి చేతుల మీదుగా మసీదు కమిటీ పెద్దలకు రూ.3లక్షలు చెక్కును అందజేశారు. మంగంపేట గ్రామస్థులు, పలువురు ముస్లిం సోదరులు స్వాగతం పలికి మసీదులో ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పం చ్ ముక్కా మధుసూదన్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు తల్లెం రమణారెడ్డి, రామ సుబ్బారెడ్డి, రైల్వేబోర్డు మెంబర్ సలహాదారుడు భరత్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, ఉపసర్పంచి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న భూమిరెడ్డి సూర్య



ప్రొద్దుటూరు, జనవరి 1 ప్రభాతవార్త :

2023 నూతన సంవత్సరం సందర్భంగా అభిమానుల మధ్య భూమిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆదివారం తన నివాసంలో తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేత నూతన సంవత్సరంలో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి సామాజికంగా సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపిని పటిష్ట పరుస్తున్న లింగారెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 1 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండాగా, కడప పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశంపార్టీని పటిష్టపరిచే జిల్లా అధ్యక్షుడుగా ప్రస్తుత వైసిపి ప్రభుత్వ దురాగతాలను ఎండగడుతూ తనదైన శైలిలో దూసుకెళుతున్న మాజీ శాసనసభ్యులు మల్లెల లింగారెడ్డి ఎన్నో క్రొత్త ఆశలతో, మనందరి జీవితాల్లో క్రొంగొత్త వెలుగులు అందించడానికి వస్తున్న ఈ నూతన సంవత్సరంలో మరెన్నో విజయాలు తెలుగుదేశంపార్టీకి అందించాలని ప్రొద్దుటూరు పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలలు వేసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సత్యసాయి సుబ్బరాజు,కడప పార్లమెంటరీ యస్టీసెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మినరసింహ, నందమూరి యువసేవాసమితి గోమేధికమ్ సుదర్శన్, కార్యవర్గసభ్యులు సురేష్ కుమార్,చాంద్ బాష, గిత్త గురుప్రసాద్,కుళాయప్ప, శ్రీనివాస్,గంగాధర్ సురేష్, బాష లతో పాటు పలువురు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పలకరింపునకు వస్తున్నా... ఆశీర్వదించండి



తంబళ్లపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో సోమవారం చల్లపల్లి నరసింహారెడ్డి ఆత్మీయ పలకరింపు యాత్ర మండలంలోని కోసువారిపల్లె, బాల్‌రెడ్డిగారిపల్లె పంచాయతీల్లో ఆత్మీయ పలకరింపు యాత్ర జరుగుతుందని మండల బీజేపీ నాయకుడు రామస్వామిరెడ్డి, శంకర్‌రెడ్డి, ఆనంద్‌లు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చల్లపల్లి నరసింహారెడ్డి అభిమానులు, రైతులు, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలతోపాటు ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. తొలుత కోసువారిపల్లె టీటీడీ ఆలయంలో చల్లపల్లి నరసింహారెడ్డి పూజలు నిర్వహించి అనంతరం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీలో ఆత్మీయ పలకరింపు యాత్ర కొనసాగిస్తారని చెప్పారు.

## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో

తంబళ్లపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:

కొత్త సంవత్సరం శుభాకాంక్షలు ఆదివారం ఎంపీడీ వో అల్తాఫ్ హుసేన్ కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనా థ్‌రెడ్డి, నరేన్ రామాంజులరెడ్డిలకు పూల బొకే ఇచ్చి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజలు ఈ నూతన సంవత్సరంలో మరింత సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు.

## సర్పంచ్ చలపతికి అభినందనలు వెల్లువ



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం శుభాకాంక్షలు వెల్లువలా వచ్చాయి. పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో పాటు గ్రామంలోని నాయకులు, సచివాలయ ఉద్యోగులు సర్పంచ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఆయన ఆత్మీయ బృందం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సర్పంచ్ చలపతి గ్రామంలో అందరివాడిగా పేరు పొందడంతో ప్రతి ఒక్కరూ ఆయనను అభినందించారు. గ్రామ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విశ్రాంత డీసీహెచ్ఎస్ డాక్టర్ రవీంద్రనాయక్ మృతి



మదనపల్లెక్రైం, జనవరి 1 ప్రభాతవార్త:

విశ్రాంత డీసీహెచ్ఎస్ డాక్టర్ రవీంద్రనాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతూ ఆదివారం మృతి చెందారు. అనంతపురం జిల్లా బుక్కపట్టణం మండలం నారశింపల్లితాండాకు చెందిన రవీంద్రనాయక్ 1982లో జిల్లాలోని తంబళ్ళపల్లె పీహెచ్‌సిలో ప్రభుత్వ వైద్యులుగా విధుల్లో చేరారు. అనంతరం చిత్తూరు, హిందూపురం, మదనపల్లె ప్రాంతాలలో సూపరింటెండెంట్ హోదాలో విధులు నిర్వర్తించిన ఆయన 1996 చిత్తూరుజిల్లా డీసీహెచ్ఎస్‌గా పదోన్నతి పొందారు. కొంతకాలం తరువాత తన వైద్యసేవలను మదనపల్లె పరసర ప్రాంతానికే పరిమితం చేయాలన్న ఆలోచనలతో డిసిహెచ్ఎస్ పదవిని వదులుకొని మదనపల్లె ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండ్‌ంటెగా బాధ్యతలు చేపట్టారు. 2008లో పదవీవిరమణ చెందారు అప్పటి నుంచి మదనపల్లెలో నివాసం ఉన్న ఆయన ఆనారోగ్యంతో మృతి చెందారు.

## రామసముద్రం నాయకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



రామసముద్రం, జనవరి 1 ప్రభాతవార్త:

నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నవాజ్‌బాషాను రామసముద్రంలోని పలువురు నాయకులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలం ఎంపిపి కుసుమకుమారి, వైస్ ఎంపిపి రమణారెడ్డి. డాక్టర్ సుందరం, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుల భాస్కర్‌లు ఎమ్మెల్యే నవాజ్‌బాషాను కలసి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వీట్లు అందజేశారు. వివిధశాఖలకు చెందిన అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 9 మంది కోడిపందెం రాయుళ్లు అరెస్ట్



తంబళ్లపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో కోడిపందెం ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.12వేలు నగదు స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామకృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు. మండలంలోని ఎదవకోటకొండ పంచాయతీ కేంద్రంలో కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో దాడి చేసి నిందితులను అరెస్టు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో కోడి పందేలు, జూదం, నక్క,మట్టి ఆడుతున్నట్లు తెలిసిందని ఇలా కొనసాగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ప్రతి రోజు భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ

### డిప్యూటి ఈఓ నటేష్‌బాబు



ఒంటిమిట్ట, జనవరి1 ప్రభాతవార్త:

స్థానిక కోదండరామాలయం ప్రాంగణంలో టిటిడి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ప్రతి రోజు ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నరు. ఒంటిమిట్టలో భక్తు లకు సరియైన బోజనం లేక భక్తులు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని పలు మార్లు ఇక్కడి ఆదికారులు పై ఆదికారులకు తెలియజేశారు. దీంతో టిటిడి ఆదికారులు అన్న ప్రసాద కేంద్రం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. దీంతో ఆదివారం ఆలయం ఎదురుగావున్న శ్రీరామ కుటీరంలో అన్నదాన కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయడిప్యూటీ ఈఓ నటేష్‌బాబుప్రసాద కేంద్రంలో ఉదయ ం విశ్వసేన పూజ పుణ్యావచనం శ్రీరాముల వారి పటానికి పసుపుకుంకుమ పుష్పాలతో పూజంచి వంటశాలలో శ్రీ లక్ష్మిదేవి పటాన్ని పుష్పాలతో పూజించి వంటశాలను ప్రారంభించారు. ప్రతిరోజు మద్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్న ప్రసాదం పంఫిణి చేస్తారని టిటిడి డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు తెలిపారు.భక్తులకు అన్న ప్రసాదాలను పంఫిణి చేశారు.కార్యక్రమంలోఆలయ మాజీ ఛైర్మన్‌నరసింహాలు, ఆర్చకులు వీణరాఘవా చార్యులు, శ్రావణ్‌కుమార్, సిబ్బంది వినోద్, నాయక్ పాల్గోన్నారు.

## వైభవంగా దప్పిలేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



– ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి

బద్వేలు రూరల్, జనవరి 01 ప్రభాతవార్త :

మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అమ్మవారికి వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి, లీగల్ అడ్వైజర్ క్రిష్ణ, బ్రహ్మంగారి మఠం డా॥ శీలం బాల గౌడ్, ప్రధాన అర్చకులు రామసుబ్బారావు లు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆనందోత్సాహాలను నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో నూతన సంవత్సరం వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అమ్మవారికి వేకువజాము నుండే పాలాభిషేకం, రుద్రాభిషేకం, హోమ కళశాలతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కడప ఎన్జీవో హోం రవిశంకర్, శ్రీ జయలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ మేనేజర్ ఆరీఫ్ బాష, చెన్నై కెమెరామెన్ కో డైరెక్టర్, ఆల్ ఇండియా తెలుగు ఫెడరేషన్ స్టేట్ సెక్రటరి సెల్వ విరుచ్చిగం, చందలూరు రవి శంకర్, వెంకట్ ఆర్ట్స్ వెంకట్, అర్చకులు రామకృష్ణ స్వామి, నిమ్మకాయల రామచంద్రారెడ్డి, లక్ష్మీదేవి, భక్తులు పాల్గొన్నారు.

## వెల్లువులా నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛాలు అందజేత

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :



నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నవాజ్‌బాషాను పట్టణంలోని పలువురు నాయకులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్‌లు జింకా వెంకటాచలపతి, నూర్ అజామ్‌లతో పాటు వైఎస్ఆర్ సిపి నాయకులు సిపి.సుబ్బారెడ్డి, తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషాను కలసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి స్వీట్లు అందజేశారు. వివిధశాఖలకు చెందిన అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు సదుంకు వెళ్ళి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా కూడా ఎంపి, మంత్రిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు మంత్రిని, ఎంపిలను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నమయ్య రీజియన్‌లో ఆర్టీసి వన్‌డిపో ప్రథమ స్థానం

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

అన్నమయ్యజిల్లా ఆర్టీసి రీజియన్‌లో మదనపల్లె వన్‌డిపో మొదటిస్థానంలో వచ్చినట్లు డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రీజియన్‌లో ఈపికే-37.46తో ఓఆర్ 70తో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. డిపోలోని ఉద్యోగుల కృషివల్ల రీజియన్‌లోనే మొదటి స్థానం రావడం జరిగిందన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఉద్యోగులకు, ప్రయాణీకులకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా హార్సిలీహిల్స్‌కు ప్రయాణీకుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బంది కలగకుండా 23బస్సులను నడిపినట్లు ఆయన తెలిపారు.ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్టీసి బస్సు సర్వీసులను నడపనున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి

### ఇద్దరికి గాయాలు

మదనపల్లెక్రైం, జనవరి 1 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో ఓ చిరు వ్యాపారి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన నూతన సంవత్సరం రోజు ఆదివారం మదనపల్లె పట్టణంలో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన చిరుధాన్యాల వ్యాపారి శంకర్‌రెడ్డి(53) జానకి (43) దంపతులు మొలకలచెరువుకు వెళ్ళేందుకు ఇంటినుంచి బయలుదేరారు. ఇదే సమయంలో క్రిష్ణానగర్‌కు చెందిన పద్మనాభరెడ్డి కుమారుడు ఈశ్వర్(21) ద్విచక్రవాహనంలో వేగంగా వచ్చి ప్రశాంత్‌నగర్ వద్ద శంకర్‌రెడ్డి ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో శంకర్‌రెడ్డికి తీవ్ర గాయాలు కావడంలో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని భార్య జానకి, విద్యార్థి ఈశ్వర్‌లకు గాయాలు అవడంతో వారిని ఆసుపత్రికి చికిత్సలు చేయిస్తున్నారు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిఎస్‌పి కేశప్ప చేతుల మీదుగా లక్కిడ్రా ప్రారంభం

మదనపల్లెక్రైం, జనవరి 1 ప్రభాతవార్త:



మదనపల్లె పట్టణం కదిరి రోడ్డులోని సూర్య టవర్స్‌లో ఏర్పాటు చేసిన ఎక్స్ట్రీమ్ ఫిట్నెస్ లైఫ్‌టైం మెంబర్షిప్ వారి లక్కిడ్రాను డిఎస్‌పి కేశవప్ప ఆదివారం ప్రారంభించారు. ఎక్స్ట్రీమ్ ఫిట్నెస్ ఛైర్మెన్ ఏ.రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో యువకులు, విద్యార్థులు, మహిళలు, పెద్దల వరకు ఆరోగ్యం దృష్ట్యా పిట్నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. లైఫ్‌టైం మెంబర్‌షిప్‌ను కేవలం రూ.28వలేకే ప్రారంభించడం శుభపరిణామం అని కొనియాడారు. నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలతో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మొదటిసారిగా నూరు మంది మెంబర్షిప్ తీసుకొన్న వారికి లక్కిడ్రాలో విజేతలుగా నిలిచిన వారికి స్కూటీ షిప్ బహుమతిగా అందజేయనున్నట్లు ఛైర్మెన్ రెడ్డిశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుచరణ్; ట్రైనర్ అబ్బాస్‌బాబు, జిమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లారి ఇంట నూతన సంవత్సరాది వేడుకలు

కలికిరి, జనవరి 1 ప్రభాతవార్త:



టిడిపి ప్రదాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి స్వగ్రామమైన నగిరిపల్లెలో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. పీలేరు నియోజకవర్గం నుంచే కాకుండా చిత్తూరు,అన్నమయ్య జిల్లాల నుంచి అధికసంఖ్యలో తెలుగదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నగిరిపల్లెకు చేరుకొని కిషోర్‌కుమార్‌రెడ్డికి పూలమాలలు దుశ్శావలతో ఘనంగా సన్మానించి కిషోర్‌కుమార్‌రెడ్డిచే కేక్‌లను కట్ చేయించి సంబరాలు జరిపారు. రాజంపేట పార్లమెంటు టిడిపి కురబసంఘం అధ్యక్షులు బి.జనార్ధన్‌గౌడ్ సోదరుడు కేవిపల్లె మండల యువనాయకులు కామని రెడ్డిశేఖర్ 150కిలోల భారీ కేక్ కిషోర్‌కుమార్‌రెడ్డిచే కట్ చేయించారు. అదే విధంగా రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎంఐ హనీఫ్ కిషోర్‌కుమార్‌రెడ్డి కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం నుంచి అదికసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన స్వగృహం వద్దకు చేరుకోవడంతో నగిరిపల్లెలో పండగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కార్యనిర్వాహకులు అవినాష్‌రెడ్డి, రాజంపేట ఐటిడిపి అధ్యక్షులు కౌశిక్‌రెడ్డి, రాజంపేట టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, మాజీ జడ్పిటిసి మాలతి, సర్పంచ్‌లు ఎ.రెడ్డిరామ్, సైపుల్లా నాయకులు చిన్నరెడ్డయ్య, చెల్లయ్య, సుధాకర్‌రెడ్డి, ఎం.ఆనందరెడ్డి, వెంకటపతి, టిడిపి సీనియర్ నాయకులు పులి సత్యనారాయణరెడ్డి, వాటర్‌షెడ్ రవి, న్యాయవాధి రాంప్రసాద్‌రెడ్డి, కంభం వెంకటరమణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, మైనార్టీ టిడిపి యువనాయకులు ఇర్ఫాన్, ఖాదర్‌వల్లీ, జావిద్, జూహద్, సుభహాన్, జాకీర్, ముబారక్, సాధిక్, రాము, చందు, సిరాజ్, మహమ్మద్, ఫయాజ్, షావల్లి, ఎన్ఎంబి మహబూబ్‌బాషా, సైపుద్దిన్, రాజంపేట టిడిపి పార్లమెంటు ఎస్‌సిసెల్ నాయకులు మోహన్, కలికిరి మండల టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు అశోక్‌కుమార్, టిడిపి మహిళా నాయకురాలు గీతమ్మ, రోజారాణి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్వారివీధిలో విఆర్ఎస్ఎస్ కార్యాలయం ప్రారంభం

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :



పట్టణంలోని మార్వారివీధిలో ఆదివారం విఆర్ఎస్ఎస్ కార్యాలయం ప్రారంభించినట్లు నియోజకవర్గ అధ్యక్షులు పులిమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు పొదల నరసింహులు ఆదేశాల మేరకు కార్యాలయాన్ని యువ నాయకురాలు తుమ్మల పవిత్ర చేతల మీదుగా ప్రారంభించామన్నారు. తొలుత చిత్తూరు బస్టాండు సర్కిల్ వద్ద విగ్రహానికి పూజలు చేసి కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు.వాల్మీకి బోయల ఎస్‌టి రిజర్వేషన్ పునురుద్దరణలో విఆర్ఎస్ఎస్ కీలకపాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శంకరన్, రూరల్ అధ్యక్షులు జయసింహా, నాయకులు భాస్కర్, తుమ్మల కమలమ్మ, గౌరమ్మ, పవిత్ర లక్ష్మినారాయణ, చలపతి, రమేష్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సరానికి ఆలయాలు కిటకిట



కేవి.పల్లె, జనవరి 1 ప్రభాతవార ః

మండలంలోని ఆలయాలు నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆలయాలు విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా అలంకరించారు. భక్తులతో ఆలయాలు కిక్కిరిసాయి. మండలంలోని గర్నిమిట్ట యల్లమ్మ దేవి ఆలయం, కేవి.పల్లెలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయం, చీనేపల్లె, నూతనకాలువలలో వెలసిన చిన్నక్కమ్మ పెద్దక్కమ్మ ఆలయాలు, గోరంట్లపల్లెలో వెలసిన శివాలయం, చిన్నకమ్మపల్లెలో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామిలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ ధర్మకర్తలు, పూజాలు భక్తులకు తీర్థ ప్రసాదాలు సమర్పించారు.

## పట్టణంలోని ఆలయాలు భక్తులతో సందడి



పీలేరు, జనవరి 1 ప్రభాతవార్తః

పట్టణంలోని శివాలయం, శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయం, షిరిడిసాయిబాబా ఆలయం, శ్రీదేవి, భూదేవిసమేత వెంకటేశ్వరస్వామి, కోటపల్లె శ్రీపద్మావతీ ఆండాల్ సమేత వెంకటేశ్వరస్వామి, కడపమార్గంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలు రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా అలంకరించి భక్తులకు కనువిందు చేశాయి. నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని ఆలయాలను సందర్శించారు. అనంతరం భక్తులకు పూజలు తీర్థ ప్రసాదాలు సమర్పించారు. ప్రజలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపుకున్నారు.

## ఘనంగా ఉరుసు మహోత్సవం

నందలూరు, జనవరి 1 ప్రభాతవార్త



నందలూరు మండలం అరవపల్లె రైల్వే ప్రాంగణంలో ఉన్న హజరత్ ఖాదర్ వలి ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి విచ్చేశారు. దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేసి సర్వమత అభ్యున్నతికి తోడ్పాటు అందించే హిందూ ముస్లింల కలయికతో ఈ ఉరుసు మహోత్సవం విజయవంతంగా నిర్వహించడం చాలా శుభపరిణామమన్నారు. ఎటువంటి కులమత బేధాలు లేకుండా అన్నివర్గాల ప్రజలు ఎంతో ఉత్సాహం ఉరుసు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఉరుసు కార్యక్రమంలో భాగంగా కవ్వాలి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటి అధ్యక్షుడు కమాల్‌బాషా, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

వాల్మీకిపురం, జనవరి 1 ప్రభాతవార్తః



రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలును అందజేస్తున్నామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నగిరిమడుగు, పంచాయతీ బురుజుగడ్డకు చెందిన తెదేపా నాయకులు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వైసీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ పీఎస్ వెంకటరమణారెడ్డి, రామిరెడ్డి, రామకష్ణారెడ్డి, హరినాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. సంక్షేమ పథకాలు అమలులలో నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, సర్పంచి రజని, ఎంపీటీసీ రెడ్డెప్ప, నాయకులు, సురేంద్రరెడ్డి, రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తులసి రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మనోహర్‌బాబు



ఒంటిమిట్ట, జనవరి1 ప్రభాతవార్త:

రాజంపేట నియెజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సోమిశెట్టి మనోహర్‌బాబు ఆదివారం వేంపల్లిలోనికాంగ్రెస్ పార్టీ నాయకుడు తులసిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తులసి రెడ్డి మట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా వుండాలని ఆన్నారు.కొత్త సంవత్సరం కుటుంబంలోని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులుపాల్గోన్నారు.

## మర్యాదపూర్వక కలయిక

కడప కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:



బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజనేయులురెడ్డిలను కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని, ఎమ్మెల్యేలను కలిసిన వారిలో యాసిన్ బాషా, తులసి, కుమార్, వినోద్‌జ, ఆంజనేయులు, శ్రీను, రాయుడు ఉన్నారు.

## దళితుల ఆత్మగౌరవ పోరాటమే భీమా కోరేగావ్

పీలేరు, జనవరి 01 ప్రభాతవార్తః



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 205 వ భీమా కోరేగావ్ విజయోత్సవ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత లెక్చరర్ సి.చంద్రయ్య, మాలమహానాడు సీనియర్ నాయకులు గట్టప్ప, రాష్ట్ర గిరిజన సమైక్య నాయకులు కిల్లా విజయ్‌లు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భీమాకోరేగావ్ విజయోత్సవ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1818 జనవరి 1వ తేదీన పూణే మహారాష్ట్ర సమీపంలోని భీమాకోరెగావ్‌లో పెషావాలపై మహర్ రెజిమెంటు విజయం సాధించడం ద్వారా మన నిజమైన విముక్తి ప్రారంభ స్థానంగా పేర్కొనవచ్చు యుద్ధ కోణంలో చూస్తే అది పెషావాలకు మరియు బ్రిటీష్ సైన్యానికి మధ్య జరిగిన చిన్న యుద్ధమే అయినా అది మలుపు తిరిగింది. ఈయుద్ధం ద్వారా అప్పటి అంటరాని వర్గాల విముక్తి కోసం 500 మంది మహర్ సైనికులు పెషావాల శక్తివంతమైన సైన్యాన్ని ఓడించారు. డాక్టర్ అంబేద్కర్ సైనికుడి కుమారుడైనందున ఈయుద్ధం గురించి బాగా తెలుసు మరియు నివాళులు అర్పించడానికి చాలా తరచుగా ఈప్రదేశాన్ని సందర్శించేవారు. మహర్ యుద్ధంలో అమరవీరుల గౌరవార్ధం భీమాకోర్‌గావ్‌లోని యుద్ధ స్మారక చిహ్నంపై చెక్కబడిన అమరవీరులకు 1818 జనవరి 1న యుద్ధ రంగంలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు వందనం అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు వెంకటరామయ్య, ఓబులయ్య, ధరణికుమార్, రెడ్డెయ్య, మల్లికార్జున, హరిబాబు ఆనంద్, బాలగంగాధర్, లోకనాథం, జనార్ధన్, విజయ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రంలో పలు ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

రామసముద్రం, జనవరి 1 ప్రభాతవార్త:



నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం స్థానికంగా ఉన్న పలు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే తలంటు స్నానం చేసుకొని శ్రీకోదండ రామాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయం, ఆంజనేయస్వామి గుడి, అమ్మవారు, సాయిబాబ గుడిల్లో భక్తులు పోటెత్తారు. అక్కడి పూజారులు క్యూలైన్లను ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు ఒకరికి నొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

వాల్మీకిపురం, జనవరి 1 ప్రభాతవార్తః



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. స్థానిక శ్రీపట్టాభిరామాలయం, షిరిడిసాయిబాబా ఆలయం, నల్లవీరగంగాభవాని అమ్మవారి ఆలయం, పొలిమేర్లలో అభయాంజనేయస్వామి ఆలయం, చింతపర్తి గుంటి గంగమ్మ ఆలయం భక్తాంజనేయస్వామి ఆలయం, తదితర ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రత్యేకంగా శ్రీషిరిడిసాయి బాబా మందిరంలో భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు.

## నేడు అభయహస్తాంజనేయ స్వామి దేవాలయంలో ఉత్తరద్వార దర్శనం

రామాపురం.జనవరి 01 ప్రభాతవార్త



మండలంలో ఎంతో మహిమాన్వితము కలిగిన నాలుగు గ్రామాల పొలిమేరలో గల సోమరాయుని పేటలోని శ్రీశ్రీశ్రీ అభయహస్త ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నేడు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అభయహస్త ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన శ్రీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ అధినేత చింతల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. స్వామి గోపురానికి విద్యుత్ దీపాలంకరణ చేయడం జరిగిందన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామిని దర్శించుకుని స్వామి కృపాకటాక్షం పొందాలని తరించాలని ఆయన భక్తులను కోరారు.

## నేడు దశావతార వెంకటేశ్వర స్వామి కళ్యాణం

చిన్నమండెం.జనవరి 01 ప్రభాతవార్త



మండలంలోని చాకిబండగ్రామ కస్పాలో యల్లమ్మ గుడి సమీపంలో వెలసిన దశావతార వెంకటేశ్వర స్వామి కళ్యాణం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు వేద మంత్రోత్సరణల మద్య కళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం స్వామికి అభిషేకాలు చేసి ఏకాదసి సందర్భంగా భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పిస్తారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేస్తారు. 12 గంటల నుంచి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కావునా భక్తాదులు కళ్యాణోత్సవంలో పాల్గొని తరించాలని గ్రామస్థులు కోరారు.

## భూపేష్‌కు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జమ్మలమడుగు, జనవరి 1, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు భూపేష్‌రెడ్డికి శాలువాలు, పూలదండలతో సత్కరించారు. అనంతరం భూపేష్‌రెడ్డి నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన మండల వైఎస్సార్‌సిపి నాయకులు

**రామాపురం.జనవరి 01 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాజీ శాసనసభ్యులు మోహన్ రెడ్డిలకు వైఎస్సార్‌సిపి నాయకులు ఆదివారం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైఎస్సార్‌సిపి నాయకులు మధ్య కేకును కట్‌చేసి వారికి దృశ్యాలతో ఘనంగా సన్మానం చేశారు.కార్య క్రమంలో మార్కెట్‌కమిటి ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి మాసన వెంకటరమణ, వైసిపి స్టేట్‌వింగ్ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, కనపర్తి చెన్నారెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపిపి బాబు, టీచర్ విశ్వనాథ, సూరం వెంకటసుబ్బారెడ్డి, సూరం వెంకట్రామిరెడ్డి, జిల్లా విజిలెన్స్ మానటరింగ్ కమిటి నంబర్ శివశంకర్, దువ్వూరు ఆంజనేయులు, ఓబులేసు, ధ్రువకుమార్‌రెడ్డి, గంగార్జున, శివకేశవరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులును పరామర్శించిన ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

**రామాపురం.జనవరి 01 ప్రభాతవార్త**



మండలంలోని కసిరెడ్డి గారిపల్లి పంచాయతీలోని పలు గ్రామాలలో ఆదివారం సూర్యనారాయణపురంలోని వేంపల్లి గంగయ్య, కుమార్, కసిరెడ్డిగారిపల్లిలో అరిగల నారాయణ, కొత్తపల్లిలో పూజారి ఓబయ్య, మాదాసు బలరామ్, కుటుంబాలను అలాగే ఇటీవల చెరువులో పడి మృతి చెందిన చింతకాయల ప్రసాద్ కుటుంబ సభ్యులను ఆదివారం రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. బాధితులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు కడవకూటి సు బ్బరాయుడు, చిట్టిరెడ్డెయ్య, రాజానాయక్, బాలయ్య, నందెం రామసుబ్బారెడ్డి, బాలక్రిష్ణ, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిగల్లు జలాశయం వద్ద పర్యాటకులు సందడే సందడి

**గాలివీడు.జనవరి 01 ప్రభాతవార్త**



కొత్త సంవత్సరానికి ఆహ్వానిస్తూ వెలిగల్లు జలాశయం వద్ద సందడే సందడిగా పర్యాటకులతో పోటెత్తింది, 2023కి స్వాగతం పలుకుతూ యువత ఉత్సాహంతో న్యూ ఇయర్ కేక్ లు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. అలాగే వెలిగల్లు ప్రాజెక్ట్ అన్నమయ్య జిల్లా పెద్దమండెం, తంబల్లపల్లి లు సరిహద్దు జిల్లా సత్యసాయిజిల్లాలోని సరిహద్దు మండలంలోని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వాచ్చారు. పార్క్‌లో పిల్లలు, పెద్దలు ఉల్లాసంగా గడిపారు. ప్రాజెక్ట్ నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. పార్కులో పిల్లలు , పెద్దలు ఉల్లాసంగా గడిపారు. ప్రాజెక్ట్ పార్కు పక్కను ఉన్న సహజ సిద్ధంగా ఏర్పడిన గండిమడుగు ఉమా మహేశ్వరుని ఆలయానిన పర్యాటకులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## సతీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

**వేంపల్లె, జనవరి 1, ప్రభాతవార్త :**



శాసనమండలి డిప్యూటి మాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి ఇంటిలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులతో కలిసి సతీష్‌రెడ్డి కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

## పింఛన్ల పెంపు ఘనత సీఎం వైఎస్ జగన్‌దే

**వేంపల్లె, జనవరి 1, ప్రభాతవార్త :**



సామాజిక పింఛన్ల పెంపు ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వేంపల్లె ఎంపీపీ లక్ష్మిగాయత్రి అన్నారు. ఆదివారం కొత్తగా మంజూరైన 109 పింఛన్లను ఆమె లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు నూతన సంవత్సర కానుకగా సీఎం వైఎస్ జగన్ పింఛను మొత్తం పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జయరాములు, ఎస్సీసెల్ కన్వీనరు కార్యకర్తలు, వాలంటీర్లు, సుప్రియ, శివపార్వతి, గాయత్రి, లక్ష్మిశైలజ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**రాయచోటి.జనవరి 01 ప్రభాతవార్త**



నూతన సంవత్సరంను పురష్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియాలకు వేరువేరుగా వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు, పండ్లును అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాష, గాలివీడు ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షపాతి వార్త దినపత్రిక

### జడ్పీటీసీ గజ్జల శ్రుతి

**పీలేరు, కేవి.పల్లె,జనవరి 01ప్రభాతవార్త॥**



ప్రజల పక్షాన నిలబడి వార్తలను ధైర్యంగా వ్రాయగలిగే పత్రిక వార్త దినపత్రిక అని కేవి. పల్లె జడ్పీటీసీ గజ్జల శ్రుతి శీనురెడ్డి తెలిపారు. ఆదివారం నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజల వాదనలను వారి సమస్యలను ప్రజాప్రతినిధులకు తెలియజేసే ఏకైక పత్రిక వార్తా దినపత్రిక అని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గజ్జలశీనురెడ్డి, రమణారెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, ఎంపీలకు పలువురు నేతలు శుభాకంక్షలు

**పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త॥**



రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డికి పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి, శ్రీనాథరెడ్డి పుష్పగుచ్చాలతో తల కోనలో మంత్రిని, ఎంపీని కలిసి ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం పార్టీ నేతలు సదుం మండలం యర్రాతివారిపల్లెలో అయ్యప్పస్వామి ఆలయం వద్ద మంత్రి, ఎంపీలను ఘనంగా పుష్పగుచ్చాలు సమర్పించి దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,ఏపీఎండీసీ డైరెక్టర్ హ రీష్‌రెడ్డి,జడ్పీటీసీ రత్నశేఖర్‌డ్డి, సర్పంచి హబీబ్‌బాషా, మండలకన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడప గిరిధర్‌రెడి, విద్యార్థి సంఘ నాయకులు చక్రధర్, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు.

## అలరించిన నృత్య ప్రదర్శనలు

**పులివెందుల రూరల్, జనవరి 1, ప్రభాతవార్త :**



పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. న్యూయిర్ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. చంద్రకళాధరా బంధన కర్పూర, భజే బాజే బోలు బాజే, రామ రామ రఘురామ అని, నల్లనిమబ్బుచాటు కన్నెల దొంగల, తదితర పాటలకు పిల్లలు డ్యాన్సులేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుధాకర్, నృత్య శిక్షకుడు యువకిషోర్, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా మండెంరాయుడు ఆలయానికి పోటెత్తిన భక్తులు

**చిన్నమండెం.జనవరి 01 ప్రభాతవార్త**



మండలంలో నూతన సంవత్సరం వేడుకలు ఆదివారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా 2023కు స్వాగతం పలుకుతూ యువత ఉత్సాహంలో రాత్రి 12 గంటలకే బాణా సంచాలు పేలుస్తూ కేరింతలు కొట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సరం సందడి నెలకొంది. ప్రతి ఒక్కరు మిఠాయిలు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ సంబరాలు చేసుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన సంవత్సరం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండేటట్లు చూడాలని మొక్కుకున్నారు. దేవగుడిపల్లి గ్రామంలోని మండెంరాయుడు ఆలయం భక్తులతో పోటెత్తింది. శ్రీనివాసపురం రిజర్వాయర్ ప్రాంతాలలో పర్యాటకులు సందడి నెలకొంది.

## తులసిరెడ్డి ఇంటిలో నూతన సంవత్సర వేడుకలు

**వేంపల్లె, జనవరి 1, ప్రభాతవార్త :**



వేంపల్లెలో ఆదివారం తులసిరెడ్డి ఇంటిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుండి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తరలివచ్చి తులసిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గంగమ్మ తల్లికి పూజలు

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:**



అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## అడా ఛైర్మన్‌ను కలిసిన పలువురు నాయకులు

**బద్వేలు అర్బన్, జనవరి 01 ప్రభాతవార్త :**



నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజాము నుండే అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఛైర్మన్ సింగసాని గురుమోహన్‌ను పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, బచ్చు సురేష్ బాబు, పబ్బతి హజరత్‌తో పాటు, వైసీపీ నాయకులు అనిల్ కుమార్ రాజు, అంజి, లక్ష్మీ శ్రీనివాస మెడికల్ స్టోర్ గౌనిపురం శివ కుమార్ రాజు, బిజ్జం రమణ, అశోక్, 1వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు, శ్రీనివాసులు యాదవ్, గురు వాటర్ ప్లాంట్ అధినేత సింగసాని గురుతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ 2023వ సంవత్సరంలో వైసీపీ నాయకులు, ప్రజలందరూ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆడిటర్ గండికోట శివ కుమార్, యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజాయాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ యర్రగొల్ల గోపాలస్వామి, రామనబోయిన శ్రీనివాసులు యాదవ్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులను పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధితో పరుగులు తీద్దాం

### -నూతన ఏడాదిలో ప్రజల జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి.జనవరి 01 ప్రభాతవార్త**



నూతన ఏడాదిలో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుందామని శ్రీకాంత్‌రెడ్డి పిలుపుమేరకు నియోజవకర్గ పరిధిలోని అన్ని మండలాలలోని వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు అన్ని శాఖల అధికారులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున రామాపురం, రాయచోటి వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధితో పరుగులు తీద్దామని గత ఏడాది తీపి, చేదు సంఘటనలను జ్ఞాపకాలుగా పెట్టుకుని కొత్త ఆశలతో నూతన ఏడాది అభివృద్ధి వైపు సాగుదామని ఆయన ఆకాంక్షించారు. పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల కాలెండర్‌లను, డైరీలను ఆవిష్కరించారు. పట్టణంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో భారీ ఎత్తున పసైందైన అల్పాహారాన్ని శ్రీకాంత్‌రెడ్డి ఏర్పాటు చేశారు.

## కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ కైవలానంద లక్ష్మీనారయణస్వామీజీ ఆరాధాన ఉత్సవం

**రామాపురం.జనవరి 01 ప్రభాతవార్త**

ఎంతో మహిమాన్వితమైన శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామిజి ఆరాధన ఉత్సవాలు ఆదివారం నాడు కన్నుల పండుగగా జరిగాయి. స్వామివారి 63వ ఆరాధాన ఉత్సవాలు ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు అత్యంత భక్తి శ్రద్దలతో భక్తులు స్వామి వారి ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ నూతన సంవత్సరంలో ఈ ఆరాధన ఉత్సవాలుకు రాయచోటి టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, హాజరయ్యి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూత స్వామివారి చేసిన ఎన్నో రకాల వ్యాధులను నయం చేసి ప్రజల మన్నను కోరి ప్రజాశ్రేయస్సు జీవితంగా జీవించాడని చివరికి జీవ సమాధి పొందాడని స్వామివారి ఉత్సవాలు శనివారం నుంచి భక్తాదులు స్వామివారి దేవస్థానానికి చేరుకుని చెక్క భజనలు భక్తి గీతాలు హరికథ గానాలు నిర్వహించారు.కార్యక్రమాన్ని కుమారుడు చిన్నమరాజు తన కుమారులు లక్ష్మీనరసింహరాజు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి చేరుకుని స్వామివారి కృపకు పాత్రులై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలకు శుభాకాంక్షలు

**రాయచోటి టౌన్.జనవరి 01 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఎస్పీలను ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కన్వీనర్ కె.శ్రీనివాసరాజు కలిసి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషను సన్మానించారు. వీరందరికి క్యాలెండర్, డైరీలను అందజేశారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

**పులివెందుల, జనవరి 1, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఎటువంటి సిఫార్సు లేకుండా అందుతున్నాయని మున్సిపల్ ఇన్‌ఛారి జ వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లను ఆదివారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పింఛన్ల మంజూరుతో పాటు ఒక్కో పింఛను రూ.250 పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## పేదల గుండెచప్పుడు జగనన్న

### నూతన పింఛన్ల పంపిణీలో ఉమామహేశ్వర్‌రెడ్డి

**చిట్వేలి, జనవరి 1 ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజల గుండెచప్పుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ వైసిపి నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిట్వేలి గ్రామ పంచాయతి కార్యాలయంలో 1, 2 సచివాలయాల పరిధిలో నూతనంగా అర్హత పొందిన 20 మందికి 2750 రూపాయల పింఛను సచివాలయ సిబ్బందితో కలిసి లబ్దిదారులకు అందించారు. గతంలో పింఛను పొందాలంటే ఎన్ని ఇబ్బందులు ఉండేవో అందరికి తెలుసునని అన్నారు. ప్రస్తుతం గ్రామ పరిధిలోని సచివాలయ సిబ్బంది అర్హత ఉన్న వారందరికి వెనువెంటనే పింఛన్లు అందిస్తున్న తీరు జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఒకే నిదర్శనమని అన్నారు. పింఛను అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు సుబ్రమణ్యంరెడ్డి, రాజు, వాలంటీర్ మునిశేఖర్, పంచాయతి సిబ్బంది లబ్దిదారులు పాల్గొన్నారు.

**పింఛను పెంపుతో ముందస్తు పండుగ వాతావరణం ః ఎల్‌వి మోహన్‌రెడ్డి**





పింఛను పెంపుతో లబ్దిదారుల్లో ముందస్తు పండుగ వాతావరణం ఏర్పడిందని వైసిపి సీనియర్ నాయకులు దేవమాచుపల్లె ఎల్‌వి మోహన్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసుల రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల ఎంపిపి చంద్ర, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ పరిధిలోని పింఛను లబ్దిదారులకు 2750 మొత్తాన్ని అందించారు. తాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం దశలవారిగా పింఛను మొత్తాన్ని పెంచడంతో లబ్దిదారుల్లో ముందుగా సంక్రాంతి శోభ వచ్చిందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మాట మీద నిలవడం జగన్‌మోహన్‌రెడ్డికి చెల్లుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వా నికి అండగా నిలవాలని లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి విజయలక్ష్మి, కిరణ్, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో మేడా, ఆకేపాటి బిజీ బిజీ

**రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**



నూతన సంవత్సర వేడుకల్లో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు బిజీ బిజీగా గడిపారు. నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీకేక్‌లను మేడా, ఆకేపాటి కట్‌చేశారు. అన్ని మండలాల నుంచి మండలాధ్యక్షులు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, పలువురు నేతలు వారిని కలిశారు. అలాగే మేడా, ఆకేపాటిలను ఆర్‌డిఓ కోదండరామిరెడ్డి, డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, సిఐలు నరసింహరావు, పుల్లయ్య, ఎస్‌ఐలు బత్సవత్సలం తదితరులతో పాటు వివిధ శాఖల అధిక ఆరులు కూడ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఓబులేసు స్వామి కల్యాణోత్సవం

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:**



మండలంలోని బబీరగుడి పంచాయతీలోని ఓబులేసుని కొండపైన ఓబులేసుడు చెంచులక్ష్మి స్వాముల కల్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా జనవరి 1వ తేదీన ఓబులేసుని గిరిపైన వేల సంఖ్యలో భక్తులు పాల్గొని ఓబులేసుడు చెంచులక్ష్మి స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఆ పెద్ద గిరిపైన చుట్టుపక్కల పచ్చని చెట్లు, కోనేరు ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు జనవరి 1వ తేదీ ఓబులేసు స్వామి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ ధర్మకర్త వేంపల్లె చైతన్య స్కూలు కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, రెడ్డమ్మ దంపతులు ప్రత్యేక స్వాములవారికి పూజ, అభిషేకం, కల్యాణోత్సవం కార్యక్రమం చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది కూడా బండ్రెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి వేంపల్లె నుంచి చుట్టుపక్కల ప్రజలు పాల్గొని స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎపి ఫుడ్‌కమిషన్ ఛైర్మన్ చిత్తా

**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 01 ప్రభాతవార్త**



ఘనంగా నూతన సంవత్సర వేడుకల్లో ఆదివారం స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ప్రిన్సిపల్ సునంద రెడ్డి ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం 2023 ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని పేర్కొన్నారు. చేతు జ్ఞాపకాలు మర్చిపోయి మధుర జ్ఞాపకాలను ఆస్వాదిస్తూ ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో కొత్త సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, నియోజవర్గ అభిమానులు ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాపరెడ్డికి శాలువా పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి వైఎస్ఆర్ సిపి యువ నాయకుడు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, సుధీర్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి దాదాపు 1500 పైగా అల్పాహార విందును ఏర్పాటు చేశారు.

## పోలీసుల సేవలు అభినందనీయం

**బద్వేలు అర్బన్, జనవరి 01 ప్రభాతవార్త :30**

విధి నిర్వహణలో పోలీసుల సేవలు అభినందనీయం అని పలువురు నాయకులు, ప్రజలు అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని అర్బన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐలు కత్తి వెంకటరమణ, శ్రీకాంత్‌లను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. డిసెంబరు 31న బద్వేలు పట్టణంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకునేలా చేయడం పట్ల పలువురు పోలీసులను నాయకులు, ప్రజలు అభినందించారు. ఆదివారం సీఐ వెంకటేశ్వర్లు ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేసిన ఎస్‌ఐలు కత్తి వెంకటరమణ, శ్రీకాంత్‌లకు పుష్పగుచ్చం అందజేసి వారిని అభినందించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిప్పగిరి ప్రసాద్ రాజకీయంగా మరింత ఎదగాలి

### వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి ఆకాంక్ష

**ప్రొద్దుటూరు జనవరి 01, ప్రభాతవార్త**



తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు చిప్పగిరి వెంకట ప్రసాద్‌కుమార్ భవిష్యత్తులో ఆర్థికంగా రాజకీయంగా మరింత ఎదగాలని సామా జిక సేవలతో మరింత దూసుకుపోవాలని వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి ఆకాంక్షించారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా స్వయంగా కలుసుకొని ఆయనకు శుభా కాంక్షలు అందజేశారు ఈ సందర్భంగా చిప్పగిరి ప్రసాద్ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించి ఎంతో ఎత్తుకు ఎదగాలని, సామాజికంగా సేవలు చేయడంలో దూసుకుపోవాలని ఆమె ఆకాంక్షించారు.

## సౌమ్యనాధుని దర్శించుకొన్న మేడా విజయశేఖర్‌రెడ్డి

**నందలూరు, జనవరి 1 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసౌందర్యవల్లి సమేత సౌమ్యనాథస్వామి ఆలయాన్ని ఆదివారం రాజంపేట ఎమ్మెల్యే సోదరుడు మేడా విజయశేఖర్‌రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి ఆలయానికి విచ్చేశారు. ఆయన రాక సందర్భంగా నందలూరు మండలంలోని నాయకులు పెద్దఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. వారితో కలిసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరంలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. టిటిడి వారి ఆధీనంలోకి వెళ్లిన అనంతరం ఆలయం అభివృద్ధిదిశగా వెళుతుందని స్వామివారి పూజలు, కంకర్యాలు అనేటివి యదావిధంగా జరుగుతాయని ఆయన అన్నారు. సోమవారం వైకుంత ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన దక్షిణద్వారాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చాలా అందంగా పూలతో అలంకరించిన ఆలయాన్ని పరిశీలించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికి ఆయన ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అందరూ బాగుండాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజల ఆశీర్వాదమే శ్రీరామరక్ష

### పార్టీ అభివృద్ధికి అంకితభావంతో సమిష్టిగా కృషి చేస్తాం

### తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌రాజు

**రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**



ప్రజల ఆశీర్వాదమే తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్షగా మారుతుందని, సమిష్టిగా కృషి చేసి పార్టీని పటిష్టం చేసేందుకు పని చేస్తామని నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం ఆర్‌ఎస్ రోడ్డులోని తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు పార్టీ నేతల సమక్షంలో కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, వీరబల్లె మండల కమిటి అధ్యక్షుడు భానుమూర్తిరాజు, సుండుపల్లె నేతలు శివకుమార్, చంద్ర, టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పోలి శివకుమార్, రాజంపేట మార్కెట్‌కమిటి ఛైర్మన్ యెద్దల విజయసాగర్, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల నేతలు పాల్గొన్నారు.